# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 280 పేజీలు - 6 శనివారం 31 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




- యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు
- హైదరాబాద్ బయట మరో జూపార్క్
- స్పీడ్' ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం రేవంత్

## టిటిడి తరహాలో యాదగిరిగుట్ట అభివృద్ధి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30 :** రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి నూతన విధానం రూపొందించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'స్పీడ్' ప్రాజెక్టులపై సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఎకో, టెంపుల్ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని చెప్పారు. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధిపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. తితిదే బోర్డు మాదిరే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనుల వివరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై వివరాలు ఇవ్వాలని సూచించారు. ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేయాలన్నారు. ఆలయ అభివృద్ధి పనులు అర్ధాంతరంగా ఆపవద్దని స్పష్టం చేశారు. వైటీడీఏ, యాదగిరి గుట్టకు సంబంధించి పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతి కుమారి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన చంపై సోరెన్



**తొలి అక్షరం/రాంచీ,ఆగస్టు 30 :** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత చంపై సోరెన్ బీజేపీలో చేరారు. శుక్రవారం రాంచీలో పార్టీ సీనియర్ నేతల సమక్షంలో ఆయన కమలం పార్టీలో చేరారు. చంపై సోరెన్‌కు జార్ఖండ్ బీజేపీ అధ్యక్షుడు బాబులాల్ మరాండీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ హాజరయ్యారు. చంపై సోరెన్ మాట్లాడుతూ.. 'ఈ రోజు నేను కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాను. మొదట రాజకీయాల నుంచి పదవీ విరమణ పొందాలని అనుకున్నాను. తరువాత కార్మికులు, ప్రజల ఉత్సాహాన్ని చూసి రాజకీయాల్లో కొనసాగాలనుకున్నా.. మొదట ప్రజలకు సేవ చేయడానికి కొత్త సంస్థ ఏర్పాటు చేయాలనుకున్నా.. కానీ సమయ పరిమితులు, జార్ఖండ్‌లోని ప్రత్యేక డైనమిక్స్ కారణంగా, బీజేపీలో చేరాల్సి వచ్చింది..' అని చంపై సోరెన్ కాషాయ పార్టీలో చేరాలనే తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ చెప్పారు.కాగా, ఇటీవల చంపై సోరెన్ సొంతపార్టీ జార్ఖండ్ ముక్తి మోర్చాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ జేఎంఎంకు రాజీనామా చేశారు. ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీలో అన్ని పదవులకు రాజీనామా చేసినట్లు లేఖ విడుదల చేశారు.

## కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం ఖాయం

- మరోమారు జోస్యం చెప్పిన బండి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30 :** బీఆర్ఎస్, కాంగ్రెస్ విలీనం ఖాయమని, త్వరలోనే అమెరికాలో అప్పగింతలు కాబోతున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అందుకే 38 మంది ఎమ్మెల్యేలున్నా బీఆర్ఎస్ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయకుండ పరోక్షంగా కాంగ్రెస్ కు సపోర్ట్ చేసిందని చెప్పారు. బీజేపీ కవితకు బెయిల్ ఇప్పించిందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోందని, సుప్రీంకోర్టుకు, బీజేపీకి ఏం సంబంధమని బండి ప్రశ్నించారు.



సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ వ్యాఖ్యలున్నాయి. అందుకే కోర్టు హెచ్చరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో తమ పార్టీ కార్యకర్తలు కొట్లాడితేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, గడీల బద్దలు కొట్టిన చరిత్ర బీజేపీదేనని బండి అన్నారు. బీజేపీ కుటుంబ, అవినీతి పాలనకు వ్యతిరేకమని ఎట్టి పరిస్థితిలోనూ బీఆర్ఎస్ తో కలువబోదని చెప్పారు.

## శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటన

### శిరసు వంచి క్షమాపణలు కోరిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/ముంబయి,ఆగస్టు 30 :** మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటనపై తాజాగా ప్రధాని మోదీ క్షమాపణలు తెలియజేశారు. 'నేను ఇక్కడ దిగిన వెంటనే.. విగ్రహం కూలడంపై శివాజీకి క్షమాపణలు చెప్పాను. ఈ ఘటన వల్ల బాధకు గురైన వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని వెల్లడించారు. 'ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను తమ దైవంగా వివరాలు 2లో

## హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో ముందుంచుతాం..




## పేదల ఇళ్లపైకి బుల్‌డోజర్లు

- పాలమూరులో రోడ్డున పడ్డ 75 కుటుంబాలు
- వెంటనే ఆపాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు కెటిఆర్ సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30 :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లు పంపుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.మీరు చెప్పినట్లుగా, ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చడం అమానవీయం, అన్యాయం అని మల్లికార్జున్ ఖర్గేను ఉద్దేశించి కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్‌లు పంపుతుంది. రాష్ట్రం బుల్డోజర్ రాజ్యంగా మారకుండా సీఎంకు ఖర్గే సలహా ఇవ్వాలి. నోటీసులు ఇవ్వకుండా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 75 ఇండ్లను కూల్చేశారు. ఈ 75 కుటుంబాల్లో దాదాపు 25 కుటుంబాలు వికలాంగులకు చెందినవి. రాష్ట్రంలో చట్టం, న్యాయ వ్యవస్థ పట్ల ధిక్కారం జరుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.తెలంగాణను మరో బుల్‌డోజర్ రాజ్‌గా మారకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని కోరారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని 75 పేదల ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎటువంటి నోటీసులు లేకుండా కూల్చి వేశారు. నిన్న అక్రమంగా కూల్చివేసిన నిరుపేదల్లో 25 కుటుంబాలు శారీరక వికలాంగులు ఉన్నారు. ఆమోదయోగ్యమైన పద్ధతులు పాటించ కుండా, విధి విధానాలు లేకుండా అమలు చేసే చట్టం చట్టమే కాదు. అడ్డగోలుగా నిరుపేదలపైకి బుల్డోజర్ నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి.. తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్?గా మార్చకుండా ఆదేశాలు ఇవ్వండి' అని కేటీఆర్ సూచించారు.

## ప్రైవేట్ సెక్యూరిటీకి అండగా ఉంటాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




## రిజర్వేషన్ అమలుపై టీజీపీఎస్సీకి హైకోర్టు నోటీసులు



# సిఎం రేవంత్‌ను కలిసిన వేములవాడ అర్చకబృందం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30:** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వేములవాడ ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఆలయ ఈవో వినోద్, స్థపతి వల్లినాయగం, ఈ ఈ రాజేష్, డీఈఈ రఘునందన్, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, తదితరులు ఉన్నారు. వేములవాడ ఆలయ విస్తరణకు బడ్జెట్లో రూ. 50కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ విస్తరణకు సంబంధించిన డిజైన్స్, నమూనాకు శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాల్సి ఉందని సీఎంకు ఆలయ అర్చకులు తెలిపారు. వెంటనే వెళ్లి శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## ఇంటర్ ప్రవేశాల గడువు 7 వరకు పొడిగింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30:** రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు మరోసారి గడువు పొడిగించింది. సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఇదే చివరి అవకాశం అని, అర్హులైన విద్యార్థులు ఉపయోగించుకోవాలని అధికారులు తెలిపారు. ఇక ఇంటర్‌లో ప్రవేశం తీసుకోవాలనుకునే విద్యార్థు లు ఇంటర్నెట్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా దరఖా స్తుకు జతపరచాలి. ప్రొవిజినల్ అడ్మిషన్ పూర్తయిన తర్వాత కచ్చితంగా ఒరిజినల్ మెమోతో పాటు టీసీ సమర్పించాల్సి ఉంటుంది. ఇక ఇంటర్మీడియట్ బోర్డు చేత గుర్తింపు పొందిన కాలేజీల జాబితాను ఇంటర్మీడియట్ వెబ్‌సైట్‌లో పొందుపరి చారు. అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## త్వరలోనే జిల్లాల పర్యటనకు కేసీఆర్..!




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోమారు ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వల్ల రైతులు పూర్తిస్థాయిలో లబ్ధి పొందలేకపోయారని భావిస్తున్న కేసీఆర్.. ప్రజల్లోకి వెళ్లి రేవంత్ ప్రభుత్వాన్ని ఎండగట్టనున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఓటమి తర్వాత నిరాశలో కూరుకుపోయిన కేడర్‌లో ఉత్తేజం నింపేందుకు కూడా ఈ పర్యటన ఉపయోగపడుతుందని చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో దారుణ పరాభవం, ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ వంటి వాటితో బీఆర్ఎస్ పూర్తిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయింది. దీనికితోడు ఆ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు కొందరు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉనికి కోసం బీఆర్ఎస్ పోరాడుతోంది. పార్టీ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ వంటి నేతలు ప్రజాక్షేత్రంలో ఉండి పోరాడుతున్నప్పటికీ పెద్దగా స్పందన రావడం లేదన్న అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్ జిల్లాల పర్యటనకు రెడీ అయినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటన

(మొదటి పేజీ తరువాయి)

భావించేవారు ఈ ఘటనతో తీవ్ర వేదనకు గురయ్యారు. నా తలవంచి వారికి క్షమాపణలు చెబుతున్నా. మనకు ఈ దైవం కంటే గొప్పది ఏమీ లేదు' అని మోదీ మాట్లాడారు. శుక్రవారం మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు.ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కొద్దిరోజుల క్రితం కుప్పకూలిపోయింది. 35 అడుగుల ఎత్తున్న ఈ విగ్రహాన్ని గతేడాది డిసెంబరు 4న నౌకాదళ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ ఆవిష్కరించారు. రాష్ట్రంలో కురిసిన వర్షాల కారణంగానే విగ్రహం కూలినట్లు భావిస్తున్నామని, అసలు కారణాన్ని నిపుణులు త్వరలోనే వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. కాగా, తొమ్మిది నెలలు కూడా పూర్తికాకుండానే విగ్రహం కూలిపోవడం పట్ల ప్రతిపక్షాలు మండిపడ్డాయి. రాష్ట్రప్రభుత్వానికి ప్రచారం మీద ఉన్న దృష్టి, నాణ్యత మీద లేదని దుయ్యబట్టాయి.



# హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో ముందుంచుతాం..

**• ఉత్తర తెలంగాణలోనే ఎల్లమ్మ చెరువు కి మరింత పేరు ఉండేలా అభివృద్ధి చేస్తా • హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు బండ్ టూరిజం స్పాట్‌గా అభివృద్ధి • చేనేత వృత్తిదారులు ఆర్థికంగా ఎదగడానికి.. • గీతన్న - నేతన్న వేరు కాదు అభివృద్ధి చెందాలి • హుస్నాబాద్ పట్టణ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్**

**తొలి అక్షరం/సిద్దిపేట జిల్లా,ఆగస్టు 30:** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉండేలా అభివృద్ధి చేస్తానని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ లో పద్మశాలి నగర్ లో 45 లక్షలతో పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ రీడింగ్ రూం నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు.హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం భక్తుల వసతి మండపానికి భూమి పూజ చేసారు.85 లక్షలతో ఎల్లమ్మ చెరువు పార్క్ నిర్మాణం అభివృద్ధికి శంఖు స్థాపన చేశారు.హుస్నాబాద్ పట్టణంలో 45 లక్షలతో మినీ స్పోర్ట్స్ హాల్ నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు.సిద్ధేశ్వర ఆలయం వద్దకు 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. అంతకు




ముందు ది హుస్నాబాద్ సహకార సంఘం. నూతన భవనంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కాంపౌండ్ నిర్మాణం , వసతి రూంల నిర్మాణం , దేవాలయం ప్రాంగణం అభివృద్ధి చేయాడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు.మడలయ్య గుడికి త్వరలోనే శంఖు స్థాపన చేసుకుంటామని రెడ్డి సంఘం , మున్నూరు కాపు ,ముదిరిజ్ ,ముస్లిం మైనారిటీ , అంబేద్కర్ సంఘం ,హమాలీ సంఘాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందనీ త్వరలోనే శంఖుస్థాపన చేసి భవనాల నిర్మాణం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర తెలంగాణలోనే హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కి మంచి పేరు ఉందని దానిని మంచి టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసుకుంటామని అక్కడ వాకింగ్ ట్రాక్ తదితర నిర్మాణాలు చేపడతామన్నారు.హుస్నాబాద్ ప్రభుత్వ పాఠశాల లో చదివేవారికి జాతీయ స్థాయిలో ఆడితే లక్ష రూపాయలు,రాష్ట్ర స్థాయిలో ఆడితే 50 వేలు అందిస్తామన్నారు. అంతకు ముందు పద్మశాలి సమావేశంలో పాల్గొనాలి నేతన్న గీతాన్న ఒకటేనని..వారి అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. నేతన్న బందుకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 30 కోట్ల బకాయిలు చెల్లించామన్నారు. జీవో నెంబర్ 1 ద్వారా నేతన్నలు తయారుచేసిన వస్త్రాలు ప్రభుత్వమే కొనుగోలు చేసి పాఠశాల తదితర అవసరాలకు వాడుతున్నమన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం మరిన్ని పథకాలు అందిస్తుందన్నారు.అమ్మ ఆదర్శ కమిటీల పాఠశాలకు మౌలిక వసతులు కల్పించామన్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ లో ఎల్లమ్మ చెరువు ,ఎల్లమ్మ బండ్ ,వైకుంఠ దామలు అభివృద్ధి చేస్తూ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆధ్యాత్మిక చారిత్రాత్మక నేపథ్యం కలిగిన ఎల్లమ్మ దేవాలయం రాష్ట్రస్థాయిలో ప్రముఖ దేవాలయాలలో ఒకటిగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం విశేష కృషి చేస్తుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందనీ కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ,అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ ,ఎమ్మార్వో, ఇతర అధికారులు, ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 ఏళ్లుగా నత్తనడకన దేవాదుల ప్రాజెక్ట్

**• దేవాదుల ప్రాజెక్టును సందర్శించిన మంత్రుల బృందం**

**• పంపింగ్ స్టేషన్‌ను పరిశీలించిన మంత్రులు**

**• ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి.. పనుల పురోగతిపై సమీక్ష**

**తొలి అక్షరం/ములుగు,ఆగస్టు 30 :** 15 ఏళ్లుగా దేవదుల ప్రాజెక్ట్ నత్తనడకగా సాగుతోందని, 2026 మార్చి నాటికి పూర్తి చేసి, సోనియా గాంధీతో ప్రారంభిస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. 300 రోజుల పాటు నీటి ఎత్తిపోసేలా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం అన్నారు.. పెండింగ్ బిల్ అన్ని క్లియర్ చేస్తాం అన్న మంత్రులు.. పొరుగు రాష్ట్రాలతో సత్ సంబంధాలతో ఉంది త్వరితగతిన ప్రాజెక్టు పనుల చేపడతాం అన్నారు. గత ప్రభుత్వం కేవలం పనులు చేశారు జేబులు నింపుకున్నారు కానీ ప్రజలకు లాభం జరగలేదు. లక్ష 80 వేల కోట్లు ఇరిగేషన్ శాఖ పైనా ఖర్చు చేసిన గత బిఆర్ఎస్ పాలకులు పనుల పేరుతో జేబులు నింపుకున్నరని అన్నారు. ప్రాజెక్టుల పని పేరుతో గత ప్రభుత్వా నేతలు దోచుకున్నారని విమర్శించారు. ములుగు జిల్లాలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల పంపింగ్ స్టేషన్ ను సందర్శించి, ప్రాజెక్టు ఇంటెక్ వెల్, పంప్ హౌస్ ను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంపై అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. 2025 డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 2026 మార్చ్ లో సోనియాగాంధీ చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభిస్తామని



మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 38 టీఎంసీల నీరు ఎత్తిపోయడానికి ప్రాజెక్ట్ డిజైన్ చేశారని ప్రస్తుతం సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం వల్ల 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందన్నారు మంత్రి ఉత్తమ్. సంవత్సరంలో 300 రోజులపాటు 60 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసి 5.57 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. గత పది ఏళ్ల కెసిఆర్ హయంలో దేవాదుల ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందని, కమిషన్ల కక్కుర్తి కోసం కేసీఆర్ ప్రాజెక్టులను ఆగం చేశారని మంత్రి ఉత్తమ్. మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ అడ్డుపెట్టుకుని కేసీఆర్ దోపిడీకి తీరలేపారని ఫైర్ అయ్యారు. ప్రతి ప్రాజెక్టులోను వేలకోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు. 1.81 లక్షల కోట్ల నిధులను ఇరిగేషన్ శాఖకు ఖర్చుచేసినా లక్ష ఎకరాలకు అదనంగా సాగునీరు ఇవ్వలేకపోయారన్నారు. 14 వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉంటే, 7వేల కోట్లను తమ ప్రభుత్వం రాగానే చెల్లించిందన్నారు. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ బిల్లులను సైతం తప్పనిసరిగా చెల్లిస్తామని, నిర్మాణ సంస్థలు ఎటువంటి భయం లేకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మరో వైపు దేవదుల ప్రాజెక్ట్ పనులు 15 ఏళ్లుగా నత్తనడకలో సాగాయి.3000 ఎకరాల భుసేకరణ చేయాల్సి వుంది. దీన్ని నవంబర్ 15 లోపు దీన్ని పూర్తి చేసి.. పనులను వేగంగా పూర్తి చేస్తాము రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఏదుర్కొంటున్న రైతులకు హామీ ఇచ్చిన మేరకు బూముల నష్టపరిహారం ఇస్తాము అని హామీ ఇచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతంలో కట్టిన ప్రాజెక్టులతో ..ఉమ్మడి వరంగల్ జిల్లాతోబాటు. నల్గొండ,ఖమ్మం జిల్లాలకు పాక్షికంగా నీళ్లు అందుతాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక. దేవాదుల ప్రాజెక్ట్ కి పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు మంత్రి పొంగులేటి. 15 ఏళ్లుగా నత్తనడకలో దేవదుల ప్రాజెక్ట్ సాగుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 3 లక్షల ఆయకట్టుకు 2026 సంవత్సరా లో ఇచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దేవాదుల ప్రాజెక్ట్ ఇన్ డెప్త్‌గా పరిశీలన చేయడం జరిగిందన్నారు. 3000 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. మంత్రుల పర్యటనలో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రి ఉత్తమ దృష్టికి తీసుకెళ్లారు. వారందరూ సూచనలను పరిగణలోకి తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అతి త్వరలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. భూముల ధరలు పెరగడంతో భూ సేకరణ ఇబ్బందిగా మారిందని రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ కోసం ఐఏఎస్ అధికారిని నియమిస్తున్నామన్నారు. సమ్మక్క బ్యారేజ్ ఎన్‌ఓసి కోసం చత్తీస్గడ్ ప్రభుత్వంతో చర్చలు జరిపి త్వరలోనే సి డబ్ల్యూ సి నుండి అనుమతులు తెచ్చుకుంటామన్నారు. నిధుల కొరత ఉన్నప్పటికీ తెలంగాణ గ్రామీణ ముఖచిత్ర మార్చడమే లక్ష్యంగా ప్రాజెక్టును గురి చేసే విధంగా ముందుకెళ్తామన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీకి అండగా ఉంటాం

**• డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30 :** హైదరాబాద్‌ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల మంది ప్రైవేట్ ఏజెన్సీలు ఉన్నాయన్నారు. 1500 ఏజెన్సీలు పనిచెయ్యడం సంతోషమన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీలు అనేక మందికి ఉపాధి కల్పించడం సంతోషమన్నారు. సెక్యూరిటీ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఫిజికల్ సెక్యూరిటీలో పనిచేసే వారికి అండగా ఉంటుందన్నారు. కనీస వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని తెలిపారు. హైదరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెక్యూరిటీ సమ్మిట్ నగర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలను పోలీస్ శాఖ ప్రోత్సహించాల న్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నగరానికి ప్రభుత్వం 10 కోట్లు బ్జడెట్‌లో కేటాయించిందని తెలిపారు. నగర ప్రజలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రైవేట్ ఏజెన్సీలు అందరు తప్పకుండ లైసెన్సులు తీసుకోవాలన్నారు. తెలంగాణలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు కల్పించాలని అన్నారు. అట్టడుగున ఉన్న ప్రజలను ఆదుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రైవేట్ సెక్యూరిటీలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.


# రిజర్వేషన్ అమలుపై టీజీపీఎస్సీకి హైకోర్టు నోటీసులు




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30 :** తెలంగాణ గ్రూప్ 1 పోస్టుల భర్తీ వ్యవహారంలో రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు టీజీపీఎస్సీకి ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. రిజర్వేషన్ల అమలు చేస్తున్న విధానంపై వివరణ ఇవ్వాలంటూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను సెప్టెంబరు 27వ తేదీకి వాయిదా వేసింది. టీజీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి జీవో 55కు సవరణ తీసుకువస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29ను సవాలు చేస్తూ.. ఎం హనుమాన్‌తోపాటు మరో ముగ్గురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనిని విచారించిన జస్టిస్ కె శరత్ ఇరువర్గాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు విని పిస్తూ.. గ్రూప్-1 మెయిన్స్ కు 1:50 నిష్పత్తిలో అభ్యర్థు ల ఎంపికకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని అన్నారు. మొత్తం 563 పోస్టులకు జనరల్ కేటగిరీలో 209, ఈడబ్ల్యూఎస్ 49, బీసీ(ఏ) 44, బీసీ (బీ)37, బీసీ(సీ) 13, బీసీ(డీ) 22, బీసీ(ఈ) 16, ఎస్సీ 93, ఎస్టీ 52, క్రీడాకారులు 4, దివ్యాంగులు 24 పోస్టులు చొప్పున ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి కేటగిరీలో 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయడంలో టీజీపీ ఎస్సీ నిబంధనలు పాటించ లేదని వ్యాఖ్యానించారు. తద్వారా రిజర్వుడు కేటగిరీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని కోర్టుకు వివరించారు. కొన్ని విభాగాల్లో 1:50 నిష్పత్తి దాటిందని పేర్కొ న్నారు. ఇది సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని న్యాయమూర్తికి వాదనలు వినిపించారు. పిటిషనర్ తరపు న్యాయ వాది వాదన లను విన్న న్యాయమూర్తి వివరణ కోరుతూ ప్రభు త్వానికి, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు నోటీసులు జారీ చేశారు.

## గుండెపుడి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**- గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో...**



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు30:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్,మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గుండెపుడిలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.అర్హులైన వారిలో గర్రెపల్లి ధనమ్మ, బికారియా మొదలగు వారికి చెక్కులు రావడం జరిగింది.కాబట్టి వారికి చెక్కులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు,నాయకులు సురబోయిన ఉప్పలయ్య,గడ్డం వెంకటరెడ్డి,గడ్డం దామోదర్ రెడ్డి,వార్డు మెంబర్లు,రేఖ,శ్రీను,పెద్దపల్లి శ్రీను, నరేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## లక్ష కుంకుమార్చన వేడుకల్లో హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు30:** తొర్రూర్ పట్టణంలోని శ్రీ కృష్ణ మందిరంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు లక్ష కుంకుమార్చన వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మాట్లాడుతూ...ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు,భక్తులకు ప్రజలకు అంతా మంచి జరగాలని అన్నారు.ప్రత్యేకంగా నిర్వాహకులను అభినందించడం జరిగింది. తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళ పెల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు హమ్యా నాయక్, లింగాల వెంకట్, నారాయణ గౌడ్,పెదగాని సోమయ్య,మండల అధ్యక్షులు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర,మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము, మహిళ నాయకులు,ఉత్సావా కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసిన మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు30:** హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం మండల ఆత్మకూరు గ్రామంలో మార్తకేదారి గంగా వాటర్ ప్లాంట్ ఓపెనింగ్ చేసిన మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుండబోయిన శ్యాము, కోలరంపాలు వడ్డేపల్లి ప్రసాద్,తిరుపతి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బయ్యరాజు,రంజిత్ గౌడ్,యూత్ మండల కార్యదర్శి తనువుల సందీప్,గ్రామ యూత్ అధ్యక్షుడు కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఆర్ఐ నరేందర్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ఆగస్టు30:** ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ నరేందర్ అన్నారు. శుక్రవారం నెక్కొండ మండలం మహబూబ్ నాయక్ తండా గ్రామం లో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఐ నరేందర్ హాజరై మాట్లాడుతూ...ప్రశ్నించే హక్కులను సాధించుకోవాలని హక్కులతో పాటుగా బాధ్యత కలిగి ఉండాలని అన్నారు.అంబేద్కర్ కలగన్న సమా సమాజానీ నిర్మించాలని, అంట రానితనం నిర్మూలంలో భాగ్యస్వాములు కావాలని కోరారు. సమానత్వం పాటించాలని వివక్షతకు గురి చేయరాదని అధికా





రులు బాధ్యతయుతంగా పని చేయాలని కోరారు.పేద ప్రజల పక్షాన నిలబడాలని సమాజాన్ని చైతన్య పరచాలని అనంతరం పౌరహక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎం. రత్నమాల,అంబేద్కర్,యువజన సంఘ జిల్లా అధ్యక్షులు మంకాల యాదగిరి,ఇన్చార్జి పంచా యతీ,కార్యదర్శి,కే నాగార్జున,హెచ్ డబ్ల్యుఓ,ఎన్ రాజేంద్రప్రసాద్,ఏఈఓ రాజులోచన్,జూనియర్ అసిస్టెంట్ రాజేష్,ఏఎన్ఎం నాగలక్ష్మి, అంగన్వాడి మేడం సైదమ్మ,సిఆర్పి దేవేందర్,కారోబార్ నరేష్,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కమీషనర్‌కు నాగేశ్వర కాలనీ ప్రజలు వినతి

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు30:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం రోడ్డు వైపు వెళ్ళే డ్రైనేజీ కాలువ సరియైన ప్లానింగ్ లేకుండా నిర్మించడం వల్ల ఆ ఏరియాలో ఉన్న గురుకుల పాఠశాల,మేన్ రోడ్డు పైన ఉన్న ఇండ్ల నుండి వచ్చిన మురుగునీరు అంతా 2వ వార్డ్ కు చెందిన నాగేశ్వర కాలనీలో చేరి పెద్ద మురుగునీటి కుంటగా ఏర్పడి మురుగు నీరు నిల్వ ఉండి అక్కడి ఇండ్ల లోకి మురుగునీరు చేరి భూమి లోకి ఇంకి బోర్లలో నీరు కలుషితమై తీవ్ర దుర్వాసన వస్తుంది అని నీటి కాలుష్యము వలన పలు విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని నిన్నటి వర్షానికి



మురుగునీరు అంతా రోడ్డు పైకి చేరి రాకపోకలకు ఆటంకం

ఏర్పడింది అని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తొర్రూర్ మున్సిపాలిటీ కమీషనర్ శాంతి కుమార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది.వారు స్పందించి నాగేశ్వర కాలనీ సందర్శించి మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. అతి త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని మున్సిపాలిటీ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగేశ్వర కాలనీ వాసులు పల్లె కుమార్,చిట్టి అశోక్ రెడ్డి,నాగెళ్ళి భిక్షం, దోరపల్లి రాజేష్, ధర్మారపు వేణు,లునావత్ మంగిలాల్, నరేందర్, వేణు, చారి,నాగెళ్ళి వెంకటమ్మ,గడ్డం రాజమౌళిలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక, అంబేద్కర్ భవన్‌లకు మోక్షం ఎప్పుడో...?

**- గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు**
**- ఎమ్మెల్యే, కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యం - టెండర్ అయినప్పటికీ ఇంకా ప్రారంభం కాని పనులు - పట్టించుకోని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు - సామజిక కార్యకర్త మంగళపల్లి నాగరాజు**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు30:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ ప్రజలు గత ఇరవై సంవత్సరాలనుండి స్మశాన వాటిక కోసం ఎదురుచూస్తున్నారు అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ఎవరైనా చనిపోతే బురదమడుగులో ముళ్ళ పొదలలో వెళ్లి దహనం చేయాల్సిన పరిస్థితి. గతంలో పది లక్షలతో పనులు చేసినా అసంపూర్తిగా నిర్మాణాలు జరిగాయి.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్మశాన వాటిక నిర్మాణం కొరకు యాభై లక్షలు కూలిపోయే దశలో ఉన్న



అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ స్థానంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం కోటి రూపాయలు మంజూరు చేశారు.పనులపై టెండర్ అయ్యి పనులు ప్రారంభించక పోవడంతో స్థానిక అంబేద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజావానిలో జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే,కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత



అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పినా ఇప్పటివరకు ఎవ్వరు కూడా పనులు చేపట్టకపోవడంతో అంబేద్కర్ నగర్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధిని పట్టించుకోకుండా కాలయాపన చేయడం మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి నిధులు మంజూరై టెండరైన అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక అంబెడ్కర్ భవన్ నిర్మాణ పనులను త్వరితగతినా ప్రారంభి సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.


## పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి

**- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి**
**- ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు30:** వర్షాకాలం సీజన్ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పరిసరాల పరి శుభ్ర తతో ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని, మురుగు కాలువల మురుగు ప్రవహించేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో షేక్ షీలార్ సాహెబ్ సూచించారు.ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొక్కిరేణి గ్రామాన్ని సందర్శించి పలు వీధులను పరిశీలించి మురుగు కాల్వలు, వీధులు శుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అక్కడ ఉన్న ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు.ఇంటింటికీ తిరిగి కుండీలు,డ్రమ్ములు,టైర్లలో నిల్వ ఉన్న నీటిని పారబోశారు.ఈ సందర్భంగా ఎంపీడిఓ మాట్లాడుతూ...వారంలో ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ నిల్వ ఉన్న నీటిని పారబోసి నూతన నీటిని పట్టుకోవాలని సూచించారు.గ్రామంలో పారిశుధ్య పనులు,క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి భవ్య ఏఎన్ఎం విజయలక్ష్మి,ఆశ వర్కర్ విజయ,ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ మియా తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి





**తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు30:** ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వనదుర్గా ప్రాజెక్టు ఎఫ్ఎన్ కెనాల్ లో శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు మెదక్ కు చెందిన తూర్పు అనిల్ కుమార్(30) వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం సాయంత్రం కుటుంబీకులతో కలిసి ఏడుపాయలకు వచ్చి అక్కడే ఉన్నాడు.శుక్రవారం స్నానం చేసేందుకు వనదుర్గ ప్రాజెక్టు ఎఫ్ఎన్ కెనాల్ వద్దకు వెళ్లారు.అనిల్ కుమార్ నీటిలో దిగి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగాడు.అక్కడే ఉన్న కుటుంబీకులు గమనించి స్థానికులకు సమాచారం అందించారు.స్థానికులు గాలించగా ఆచూకీ లభించలేదు.పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి వచ్చి గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టగా నీటిలో మృతదేహం లభ్యమయింది.మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పిఓడబ్ల్యు రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయండి

**- పోస్టర్లు ఆవిష్కరణ చేస్తూ విస్తృతంగా ప్రచారం చేసిన మహిళలు**
**- స్త్రీ పురుష సమానత్వం పై పోరాడుతాం**
**- మహిళా సంఘం జిల్లా నాయకురాలు బింగి సుధ**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు30:** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బింగి సుధా పాల్గొని మాట్లాడుతూ31న హైదరాబాద్ ఇందిరా పార్కు దగ్గర జరుగు వేలాది ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని అలాగే సెప్టెంబర్ 1,2 తారీకులలో మహాసభల ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని కోరారు. నిత్యం మహిళలపై జరుగుతున్న అకృత్యాలను వ్యతిరేకించాలని మొన్న జరిగిన కలకత్తాలో డాక్టర్ పై జరిగిన అత్యాచారం హత్యను ఖండించాలని పిలుపునిచ్చారు.సమాజంలో స్త్రీని వంటింటికే పరిమిత అయ్యేవిధంగా పురుషాదిక్యం రాజ్యమేలుతుందని స్త్రీ పురుష సమానత్వంపై మహిళా లు పోరాటం చేయాలని వారు అన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక చట్టం తేవాలని వారు అన్నారు.రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే ప్రతినిధుల సభలో భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం కొరకు ఒకటి రెండు తారీకులలో రూపొందించుకుంటామని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకుంటామని ఉద్యమ బలోపేతం కోసం మహిళలు తన వంతు పాత్ర పోషించాలని ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ నాయకులు బింగి సుధా,ఆడెపు సోమమ్మ, స్వాతి, పద్మ,వెంకటమ్మ, శకుంతల, రాణి, నాగమణి,విజయ, మైసమ్మ,బొందమ్మలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ జాతర

- తిరుమలాయపాలెం మండలం కాకరవాయిలో దుర్గమ్మ జాతర సంబరాలు
- వనంలో జనం సందడి... వనభోజనాలకు వెళ్లిన జనం
- ప్రతి ఏటా శ్రావణమాసం చివరి శుక్రవారం దుర్గమ్మ జాతర నిర్వహణ
- వంశ పార్య పరంగా జాతరలో మొదటి బండి లక్కరాజు వంశీయులది
- మున్నూరు కాపుల ఆధ్వర్యంలో ఊరి పొలిమేరవద్ద మేకపోతు బలి సాంప్రదాయం







**తొలి అక్షరం/తిరుమలయపాలెం,ఆగస్టు30:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం కాకరవాయి గ్రామంలో ప్రతి ఏటి అత్యంత వైభవంగా శ్రావణమాసం చివరి వారంలో కనకదుర్గమ్మ జాతరను,ఆలయ ధర్మకర్త లక్కరాజు ప్రసాదరావు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంన్నారు. బండెనక బండి కట్టి 16బండ్లు కట్టే అంటూ రైతులు ఉత్సాహభరితంగా దాదాపు 300 పైగా బండ్లు కట్టి అమ్మవారికి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంగా మారింది. మొదటి బండి వంశపార్యపరంగా వస్తున్న లక్కరాజు వంశీయుల బండి ముందుంటుంది. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా లక్కరాజు వంశీయుల వారసుడు ప్రసాద్, ప్రవీణ్ పాల్గొని సొంత ఖర్చులతో జాతర నిర్వహించారు.మున్నూరు కాపు వంశీయుల చేతిలో సంప్రదాయ బద్ధంగా మేకపోతు బలి ఇచ్చి జాతరను ప్రారంభిస్తారు. కనకదుర్గమ్మకు మొక్కులు చెల్లించిన భక్తులు అనంతరం వారి వారి వ్యవసాయ క్షేత్రాలకు వారే వనభోజనాలకు వెళ్లడం అక్కడ అనాదిగా వస్తున్న సంప్రదాయం.శుక్రవారం కాకరవాయిలో నిర్వహించిన కనకదుర్గమ్మ జాతరకు భక్తులు భారీగా వచ్చారు. దాదాపు 100 ల సంవత్సరాల నుంచి కనకదుర్గమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు.**సాంప్రదాయ బద్ధంగా జాతర నిర్వహణ:** కాకరవాయి గ్రామవాసులు లక్కరాజు నారాయణరావు వంశీయులు,ప్రసాదరావు,ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలోనే కనకదుర్గమ్మ జాతర నిర్వహిస్తారు. గ్రామంలోని వారు వేరే ప్రాంతాల్లో స్థిరపడిన వారు కూడా ఎక్కడ ఉన్న జాతరకు వచ్చి తీరుతారు. గ్రామస్తుల బంధువులతో కలిసి ఆనందంగా జాతరను జరుపుకుంటారు.దుర్గమ్మ గుడికి సమీపంలో రోడ్డుకు అడ్డంగా మామిడి తోరణాలు ఏర్పాటు చేసి గొల్ల కురుమల ఇంటి నుండి ఇచ్చిన గొర్రెపోతును మున్నూరు కాపు వంశీయులు మామిడి తోరణం వద్ద పొలిమేరలో గొర్రెపోతు బలి ఇవ్వడం ఆ ఊరి ఆచారం. గుడి చుట్టూ ఉన్నటువంటి దాదాపు 20 ఎకరాల చుట్టూ ఎడ్ల బండ్లు తిరుగాయి.లక్కరాజు వంశీయులు ప్రసాద్ రావు పులిహోర అన్నదానం జరిపించారు. తాడికొండ ఆంజనేయులు,బోనగిరి మధు, ప్రసాదరావుకు సహకరించారు.గ్రామంలో పార్టీలకతీతంగా ఊరంతా కలిసి ఆటపాటలతో యువకులు నృత్యాలతో డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్లారు.ఈ సందర్భంగా కనకదుర్గమ్మ గుడి వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించారు. భక్తి భావంతో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. హరిజనులు డప్పు చప్పులతో నాట్యం చేశారు.గుడి చుట్టూ మూడుసార్లు తిరిగి ఎడ్లబండ్లతో పిల్లాపాపలతో వనభోజనాలకు వెళ్లారు.

## పాఠశాలల్లో పేద విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ

- హెూప్ చారిటబుల్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో...




**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు30:** దంతాలపల్లి మండలం లోని ఎంపియుపిఎస్ బొడ్లాడ, ఎంపీపీఎస్ కుమ్మరికుంట్ల,ఎంపీపీఎస్ రేపోని, ఎంపీపీఎస్ వాల్య తండా,ఎంపీపీఎస్ పంతులు తండా, గ్రామాలలోని పాఠశాలల్లోని పేద విద్యార్థులకు 203 స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్ పంపిణీ చేశారు.సంస్థ నుండి వేణు వారి యాజమాన్యం పాల్గొన్నారు. దంతాలపల్లి మండల ఎంఎన్ఓ ఎం శ్రీదేవి, జడ్పీహెచ్ఎస్ దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎంపి వేణుమాధవ్ రెడ్డి,ఉపాధ్యాయులు డి శ్రీనివాసరెడ్డి,వెంకన్న,ప్రవీణ్ రెడ్డి,ప్రియాంక,ఎం శ్రీనివాస్,మంజుల,సిఆర్పిఎస్ మురళి,కవిత ప్రవీణ్,సిఓ రామకృష్ణ,మహేష్,ఐఈఆర్పి లు పాల్గొన్నారు.

## పత్నీ తండాలో చోరీ

- ఇద్దరిపై కేసు నమోదు: ఎస్సై సురేష్




**తొలి అక్షరం/నర్సింహులపేట, ఆగస్టు30:** మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం నర్సింహుపురం బంజారా జీపీ పత్నీ తండాలో చోరీ జరిగింది. ఎస్సై మాలోతు సురేష్ వివరాలు ప్రకారం తండాకు చెందిన గుగులోతు రాందాస్ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు డబ్బాలు పగలగొట్టి 2లక్షల69వేల రూపాయలు ఎత్తుకెళ్లారు.దీంతో ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించిన యజమాని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా తండాకు చెందిన ఇద్దరు అనుమనితులపై కేసు నమోదు చేసినటట్లు పోలీసులు తెలిపారు.

## బోధ కాలు (ఫైలేరియా) వ్యాధి గ్రస్తులకు 10వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు సీవై.పుల్లయ్య డిమాండ్

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు30:** గ్రామీణ ప్రాంతాలలో రోజురోజుకీ బోదకాలు



(ఫైలేరియా)విజృంభిస్తున్న కనీసం రక్త నమూనాలు కానీ.వ్యాధిని అరికట్టే పరిస్థితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుపోవట్లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు సి .వై. పుల్లయ్య అన్నారు.బోదకాలు బాధితులకు సాలిసాలని పెన్షన్ వల్ల చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని నెలకు 10.000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని.గ్రామాలలో వ్యాధిగ్రస్తులుకు ఉచిత మందులు.దోమతెరలు, గ్రామాలలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని. పర్సంటేజ్ పేరుతో చాలామందికి పెన్షన్లు రావట్లేదని ఇప్పటికైనా వారికి పెన్షన్లు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి బోధ కాలు వ్యాధిగ్రస్తులకి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు రేపాకుల శివలింగం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు,తిరుమలాయపాలెం మాస్లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు,బోదకాలు బాధితులు దారమల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలి

- ప్రజలకు తగు సూచనలు చేసిన తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు30:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలో వినాయక మండపాల నిర్వాహకులు,రాజకీయ నాయకులకు, తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్ పలు సూచనలు చేశారు.గణేష్ మండపాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. నిమజ్జన సమయంలో డిజేలకు అనుమతిలేదు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి. ఉత్సవాల సందర్భంగా అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.ప్రశాంత వాతావరణం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి.మైక్ పర్మీషన్ కచ్చితంగా తీసుకోవాలి.గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసే క్రమంలో రోడ్లు బ్లాక్ చేయడం కానీ, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి. అల్లర్లకు,ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలనీ ఆయన సూచించారు.

## రాజ్యాధికారం వస్తేనే రిజర్వేషన్ అమలు చేస్తారా...

- ముదిరాజులకు రాజ్యాధికారాలు వస్తేనే రిజర్వేషన్ ఫలాలు అందుతాయా..?
- రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ప్రభుత్వానికి సూటీ ప్రశ్న



**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు30:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మెప టీజీ (మెపా తెలంగాణ) ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో చేర్చిన రిజర్వేషన్ అంశంను ఈ స్థానిక ఎన్నికలలోపే పరిష్కరించాలని,బిసి జన గణన చేపడితే ముదిరాజ్ లకే మేలు జరుగుతుందని,ముదిరాజులు ప్రభుత్వం పక్ష పాతిగా ఉన్నారని అలాంటి వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ నిహారిక ముదిరాజ్‌ల పుత్రికల కర్ణవేదన (చెవులు) కుట్టు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరై ప్రతి ముదిరాజ్ బిడ్డకు పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ ముదిరాజ్,నీరటి రాజు ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణా ముదిరాజ్, మహబూబా జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్,మహబూబాద్ నియోజకవర్గ ఇన్చార్జి సింగని మహేష్,చొప్పరి మహేందర్,నరబోయిన రమేష్,కొండా సురేష్,గౌరబోయిన మహేందర్,సింగని వెంకటేష్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## క్రీడల్లో ఆశించిన స్థాయికి ఎదగాలి: డీఈవో రాదాకిషన్





**తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు30:** ఓటమి ద్వారా పొందిన అనుభూతి జీవితంలో ఎప్పుడూ తోడ్పడుతుందని జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ వెల్లడించారు.మండల కేంద్రమైన పాపన్నపేటలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జిఎఫ్) మండల స్థాయి ఆటల పోటీలు పాపన్నపేట ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అండర్-14,అండర్-17 బాలికలకు ఖో ఖో,వాలీబాల్,కబడ్డీ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా విద్యాశాఖాధికారి రాధా కిషన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు ఆటలు ముఖ్యమని అందరూ భావించాలని,శారీరక,మానసిక వికాసానికి ఆటలు దోహద పడతాయని,జీవితంలో క్లిష్ట పరిస్థితులు ఏర్పడప్పుడు ఆటలలో పొందిన వికాసం తోడ్పడుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ఓటమి ద్వారా పొందిన అనుభవం ఉపయోగపడుతుందన్నారు. క్రీడలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో పాల్గొని విజేతలుగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం నోడల్ అధికారి ప్రతాప్ రెడ్డి,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,సురేందర్ గౌడ్, అంజా గౌడ్,వీరేశం,పద్మ,శ్రీనివాసరావు,ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భవాని,వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ నరేష్ ప్రభాకర్,రాజేందర్, మైపాల్,బట్టు రేణుక, ప్రసాద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి దాతలుగా ఉన్న నరేందర్ గౌడ్ , హైదర్ సాయినాథ్ రావు,ఖుర్షీద్ లను డీఈఓ, శాలువాతో సన్మానించి అభినందించారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న ప్రధాన న్యాయమూర్తి

**తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు30:** మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మిశారద, న్యాయమూర్తి రీటాలాల్ చంద్ ఏడుపాయల వనదుర్గమ్మ ని శుక్రవారం దర్శించుకున్నారు.వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయి..

- జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ముఖ్య అతిధిగా చైర్మన్ జంగా రాఘవ రెడ్డి

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 30:** క్రీడలు శారీరక దృఢత్వమే కాకుండా మానసిక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు స్నేహాభావాలు పెంపోందిస్తాయని తెలంగాణ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హబ్సిగూడ లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో జరిగిన ఐ సి ఎస్ సి ఈ జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ముఖ్య అతిధిగా తెలంగాణ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి హాజరయ్యారు. యావత్ భారతదేశం నుండి దాదాపుగా 30 జట్లు పాల్గొన్నాయి.ఈ సందర్బంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత మొబైల్ ఫోన్లో ఆటలు ఆపి క్రీడామైదానాలలో నిత్యం తర్ఫిదు పొంది తల్లిదండ్రులు, రాష్ట్ర, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.



# ద్వారకపేటలో శ్రీ వేణుగోపాల వేంకటేశ్వర కళ్యాణము





### - శ్రీలక్ష్మీ సుహాసిని పూజా కార్యక్రమములు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ఆగస్టు30:** ప్రప్రథమంగా శ్రీ లక్ష్మీ సుహాసిని పూజలు,ఆరుట్ల శ్రీధరాచార్యులు 108 ముత్తైదువ మహిళలకు సారె అందజేశారు, భక్తులకు మంగళషానాలు ఇచ్చారు.శుక్రవారం ద్వారకా పేట,శ్రీ రుక్మిణి, సత్యభామసమేత శ్రీవేణుగోపాల స్వామి,కళ్యాణ మహోత్సవము, సామూహిక లక్ష్మీ సువాసిని పూజాకార్యక్రమము దిగ్విజయంగా పూర్తి ఐనది. తోలుత ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల. వెంకటాచార్యుల వారి ఆధ్వర్యంలో శ్రీధరాచార్యులు విశ్వక్సెన పూజ,కంకణ పూజ, అనంతరం స్వామి వార్లకు భక్తుల మధ్య కళ్యాణ మహోత్సవము దిగ్విజయంగా పూర్తి ఐనది. అనంతరం సామూహిక శ్రీ లక్ష్మి సువాసిని పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యక్రమంలో భాగంగాఉదయం 5 గం.లకు సుప్రభాత సేవా,ఉదయం 6 గం.లకి శ్రీవేణుగోపాల వేంకటేశ్వర స్వామి వారికి అభిషేకం,మహా తిరుమంజనం, సహస్రనామార్చన, ప్రాభోధికము, మంగళాశాసనం,శాత్తుమురై చేశారు. తదనంతరం, ప్రత్యేక అర్చనలు జరిగాయి, ఎంతో ప్రాధాన్యత కలిగిన రుక్మిణి కళ్యాణములో పాల్గొనే అవకాశం చాలా అరుదు అని అవకాశం ఈ శ్రావణ మాసంలో మన నర్సంపేట పట్టణం మన దేవస్థానం కల్పించడము భగవత్ కృప అని శ్రీధరాచార్యులు భక్తుల నిద్దేశించి చెప్పారు.పూజా కార్యక్రమంలో 108 మంది ముత్తైదువులని లక్ష్మీ స్వరూపిణులుగా భావించి వారందరిని ఒకే చోట వేం చేయించి వేద పండితులు హోమాది శ్రీసూక్త పఠనము,శ్రీ లక్ష్మి సహస్రనామ స్తోత్ర పారాయణము నిర్వహిస్తూ ముత్తైదువులకి నూతన వస్త్ర పుష్ప,ఫల, కుంకుమ, చందనాదులతో సత్కరించడము జరుగింది.శ్రీ లక్ష్మి సుహసిని పూజా చేసేవారికి చూసే వారికి కూడా ఎంతో భాగ్యము, పూజా కార్యక్రమముని తిలకించేవారి కుటుంబములో ఎల్లప్పుడూ ఆయుః ఆరోగ్యములు,అష్టఐశ్వర్యములుపుత్ర పౌత్రాభివృద్ధి,భోగ భాగ్యములు వృద్ధి అగునని చివరగా అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో భాగంగా శ్రీ లలిత, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణము వికాస తరంగిని బాధ్యులు కృష్ణా రావు, రంగనాధ్ శాఖ బాధ్యులు, మహిళలు రేణుక లక్ష్మీ నిర్మల కల్పన తదితరులు భక్తులు పారాయణము చేశారు.ఆధ్యాత్మిక వేడుకలకు ఆలయ కమిటీ చైర్మన్ గంధం.నరేందర్ గుప్త, బూరుగు.సాంబయ్య గౌడ్, న%శీ%ధ్యాల సురేష్ రెడీ,గాండ్లోజు,బాష్కర్,పాపని,వేణు, గోపకానీ,వెంకటేశ్వర్లు,తోట అశోక్,వరంగంటి. ప్రభాకర్, కాసజు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విదేశం నుంచి స్వదేశానికి విచ్చేసిన ఝాన్సీ రెడ్డికి శుభాకాంక్షలు

### - తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు30:** అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి, ఝాన్సీ రెడ్డినిశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..తన పై కృతజ్ఞత భావంతో ఉన్న, సురేందర్‌కి తోటి జర్నలిస్టు సోదరులందరికీ, శుభాభినందనలు తెలియజేశారు.జర్నలిస్టు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ సమాజంలో మంచి గుర్తింపును సంపాదించాలని ఆమె ఆకాంక్షించారు.తన సహాయ సహకారాలు ఎల్లవేళలా జర్నలిస్ట్ సోదరులకు ఉంటాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.



# పారా షూటర్ మనీశ్‌కు రజతం.. భారత్ ఖాతాలో నాలుగో పతకం



పారిలింపిక్స్ రెండో రోజు భారత క్రీడాకారులు పతకాల వేటలో దూసుకెళ్తుస్తున్నారు. ఇప్పటికే ఒక స్వర్ణం, రెండు కాంస్యాలు రాగా.. షూటర్ మనీశ్ నర్వాల్ రజతంతో మెరిశాడు. 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్1 ఫైనల్లో మనీశ్ సూపర్ గురితో వెండి వెలుగులు విరజిమ్మాడు. దాంతో, భారత్ ఖాతాలో ఇప్పటివరకూ నాలుగో పతకం చేరింది.శుక్రవారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లో మనీశ్ గురి తప్పలేదు. మూడు పాయింట్ల తేడాతో గోల్డ్ మెడల్ చేజార్చుకున్నాడు. కొరియా పారా షూటర్ జియోంగ్డు జో అగ్రస్థానం దక్కించుకోగా.. మనీశ్ 234.9 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి వెండి పట్టేశాడు. టోక్యో పారాలింపిక్స్‌లో మనీశ్ 50 మీటర్ల పిస్టల్ విభాగంలో బంగారు పతకం గెలిచిన విషయం తెలిసిందే.

# తెలంగాణ ఉద్యమంలో గద్దరన్నదే కీలక పాత్ర..

### - గద్దర్ అవార్డులను అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు30:** తెలంగాణ ఉద్యమంలో గద్దరన్న దే కీలక పాత్రని ఇప్పుడు గద్దరన్న ఉంటే ఈ ప్రజా ప్రభుత్వాన్ని చూసి చాలా సంతోషా పడేవాడనీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.శుక్రవారం తొర్రూర్ పట్టణంలోని శ్రీనివాస్ గార్డెన్లో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గిద్దె గళం ఆధ్వర్యంలో గద్దర్ అవార్డుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొని కళాకారులకు అవార్డులను స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కళాకారులు చాలా కష్టపడ్డారని అన్నారు.వారి గళంతో ఎంతో మందికి ఉద్యమస్ఫూర్తిని నింపరని అన్నారు. తెలంగాణ సీఎం రేవంతన్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకా రులకు(టీఎస్ఎస్)వాళ్లకు మొన్ననే పిఆర్సి ఇవ్వడం జరిగిందనీ అన్నారు. 24,500 ఉన్న జీతాన్ని 32వేలు గా ప్రభుత్వం చెయ్యడం జరిగిందని తెలిపారు.మళ్ళీ కూడా మీకు అన్ని విధాలుగా ప్రభుత్వం అదుకుంటుంది, మీకు హెల్త్ కార్డ్ లు, రెగులర్ చేసే విదంగా చూస్తాం అని అన్నారు.మిగతా కళాకారులను కూడా తీసుకునే విదంగా నేను కూడా పాలకుర్తి ఎమ్మెల్యే గా తప్పకుండా కళాకారులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని మీకు మాట ఇస్తున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కవులు,ప్రముఖ కళాకారులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మెర రవికుమార్‌కు డాక్టరేట్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు30:** ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికెడు గ్రామాని కి చెందిన బొమ్మెర రవికుమార్ కెమిస్ట్రీ విభాగం లో డాక్టరేట్ లభించింది.జెఎన్టియు పరిధి లోని శ్రీనిధి కళాశాల అసోసియేట్ ప్రొఫెషర్ డా.ఇ లక్ష్మీనారాయణ పర్య వేక్షణ లో సింథసిస్,యాంటీ క్యాన్సర్ ఎవల్యూషన్ అండ్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ ఆక్సిజోల్ ఇండోల్ పైరిమిడిన్ అండ్ బెంజ్ ఆక్సిస్ అల్ డెరివేటివ్ అనే అంశం పై నిర్వహించిన పరిశోధన కు పరీక్ష ల నియంత్రణ అధికారి డా.అరుణకుమారి బి రవికుమార్ కు పిహెచ్డి ప్రకటించారు.కాకతీయ యూనివర్సిటీ లో 2002 లో పిజి పూర్తి చేసి పరిశోధన ల పై ఉన్న మక్కువ తో కెమికల్ లాబోరేటరీ ల లో కెమిస్ట్ గా ఉద్యోగ జీవితాన్ని ఆరంభించారు.2013 సం.లో శ్రీనికోలస్ అనే రసాయన పరిశ్రమను స్వాత గా హైదరాబాద్ బాలానగర్ లో స్థాపించి ఎంతో మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పిస్తూ స్ఫూర్తి గా నిలుస్తున్నారు.బి.రవికుమార్ కు డాక్టరేట్ లభించిన సందర్భం గా కెమిస్ట్రీ విభాగ అధిపతి డా.సత్యనారాయణ,ప్రొ.రమాదేవి,డా.అపర్ణ,డా.సబిత,డా.తిరుమలచారి,నాగపూర్-ఎన్ఐటి-ప్రొ.సురేష్,పర్యవేక్షకులు,డా.లక్ష్మీనారాయణలు అభినందించారు.



# మెగా వేలంలో కరుణ్ నాయర్‌కు డిమాండ్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నుంచి తన కెరీర్‌ను ప్రారంభించిన కరుణ్ నాయర్ ప్రయాణం హెచ్చు తగ్గులతో సాగుతోంది. అయితే, ఈ సమయంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ని విడిచిపెట్టిన తర్వాత, అతను రాజస్థాన్ రాయల్స్‌తో సహా అనేక ఇతర జట్లలో చేరాడు. కానీ, దీనికి విరుద్ధంగా, కరుణ్ లో తనదైన ముద్ర వేయలేకపోయాడు. అతను చివరిసారిగా రాజస్థాన్ రాయల్స్ తరపున 2022లో కనిపించాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఆటగాడు మరోసారి చర్చనీయాంశంగా మారాడు. దీని వెనుక ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ అద్భుత ప్రదర్శన చేశాడు. బెంగళూరులో జరుగుతున్న మహారాజా %ట%20 ట్రోఫీ 2024 లో మైసూర్ వారియర్స్‌కు కెప్టెన్‌గా ఆడుతున్న కరుణ్ నాయర్ ఇప్పటివరకు 10 ఇన్నింగ్స్‌లలో 61.25 సగటుతో 490 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని కంటే ముందు ఉన్న ఏకైక ఆటగాడు అభినవ్ మనోహర్ (507 పరుగులు) మాత్రమే. ఇటువంటి పరిస్థితిలో, అతని అద్భుతమైన ప్రదర్శన కారణంగా, కరుణ్ చాలా %ఖూా% ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యమైన మ్యాచ్‌ల్లో ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో ఢిల్లీ క్యాపిటల్స్ చాలా కాలంగా ఇబ్బంది పడుతోంది. ఐపీఎల్ ఆరంభంలో మంచి ప్రదర్శన కనబరిచిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు చివరి మ్యాచ్‌లు ఎప్పుడూ టెన్షన్‌తో కూడుకున్నవే. బ్యాటింగ్ ఆర్డర్‌లో స్థిరమైన మార్పు కూడా దీనికి పెద్ద కారణం. ఇటువంటి పరిస్థితిలో, %ఖూా% 2025లో కరుణ్ నాయర్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేస్తే, అతను మిడిల్ ఆర్డర్‌లో జట్టుకు సమతుల్యతను అందించగలడు. 2022 నుంచి వరుసగా రెండు సీజన్‌లకు ప్లేఆఫ్‌లకు చేరుకున్నప్పటికీ, లక్నో సూపర్ జెయింట్స్ మరింత పురోగతి సాధించలేకపోయింది. అయితే, 2024లో జట్టు లీగ్ దశ నుంచే బయటకు వచ్చింది. కేఎల్ రాహుల్‌తో పాటు, జట్టులో ఖచ్చితంగా ఒక మంచి భారత బ్యాట్స్‌మన్ లేదు. ఇది చాలా సందర్భాలలో బలహీనతగా నిరూపితమైంది. ఇటువంటి పరిస్థితిలో, లక్నో సూపర్ జెయింట్స్ బలహీనమైన మిడిల్ ఆర్డర్‌ను బలోపేతం చేయడానికి మంచి ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్ మంచి ఎంపిక కావచ్చు. అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటైన చెన్నై సూపర్ కింగ్స్, మంచి టెక్నిక్‌తో పరుగులు చేసే భారతీయ బ్యాట్స్‌మెన్‌లను జోడించడంలో ఎల్లప్పుడూ ప్రజాదరణ పొందింది. గత రెండు సీజన్లలో అజింక్యా రహానే దీనికి ఉదాహరణ. కరుణ్ వివిధ స్థానాల్లో ఆడగలడు. స్పిన్ ఆడటంలో మంచి నైపుణ్యం కలిగి ఉంటాడు. ఇటువంటి పరిస్థితిలో, అతను మిడిల్ ఆర్డర్‌లో సీఎస్‌కేకి కీలకమని నిరూపించగలడు.

# కొత్త ఎనర్జీతో కల్కి-2 పార్ట్

## - మరో ఆరు నెలల్లో షూటింగ్ ప్రారంభిస్తాం




పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి'. వైజయంతి మూవీస్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం జూన్ 27న విడుదలై సూపర్‌హిట్ అందుకోవడమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డులను సృష్టించింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ ఉందని నాగ్ అశ్విన్ ప్రకటించిన విషయం తెలిసిందే. సీక్వెల్‌ను అయితే ప్రకటించారు కానీ ఎప్పుడు మొదలుపెట్ట నున్నారు అనేది మాత్రం వెల్లడించలేదు. అయితే తాజాగా కల్కి 2 సినిమా షూటింగ్‌కు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు నిర్మాతలు స్వప్నదత్, ప్రియాంకదత్‌లు. వీరిద్దరూ.. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో పాల్గొని అక్కడి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలోనే మూవీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్‌పై నిర్మాత ప్రియంకా దత్ మాట్లాడుతూ.. కల్కి 2 షూటింగ్ మరో ఆరు నెలల్లో మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. ఒక్కసారి మూవీ షూటింగ్ స్టార్ట్ అయితే వరుస అప్‌డేట్‌లను ఇస్తాం అని తెలిపారు. స్వప్నా దత్ మాట్లాడుతూ.. మొదటి పార్ట్ కంటే ఈ మూవీ కోసం ఎక్కువగా ఇంట్రెస్ట్‌గా ఉన్నాం. కల్కి నుంచి చాలా నేర్చుకున్నాం. కొత్త ఎనర్జీతో కల్కి 2ను మొదలుపెట్టబోతున్నాం అంటూ చెప్పుకోచ్చింది.

# ఆ వ్యాఖ్యలు పుష్పను ఉద్దేశించి కాదు

## - పవన్ వ్యాఖ్యలపై నిర్మాత రవిశంకర్ క్లారిటీ




ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత నెల బెంగళూరు పర్యటనలో ఉన్నప్పుడు అడవుల నరికివేతపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇంతకుముందు సినిమాల్లో హీరోలు అడవులని కాపాడేవారు. కానీ ఈరోజుల్లో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం హీరోయిజం అయిపోయింది. నేను ఆ పరిశ్రమలో ఉన్నానని అలోచించుకుంటే అప్పుడప్పుడు బాధగా అనిపిస్తుంటుంది. ఇలాంటివి తగ్గి మళ్లీ అడవుల ప్రాముఖ్యత తెలిసేలా సినిమాలు రావాలని పవన్ కళ్యాణ్ చెప్పారు. అయితే పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అల్లు అర్జున్‌ను ఉద్దేశించి చేసినవే అంటూ నెటిజన్లు కామెంట్లు పెట్టారు. అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప సినిమాలో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం లాంటివి ఉండడంతో కావాలని వ్యాఖ్యలు చేస్తున్నాడని అల్లు ఫ్యాన్స్ పవన్‌పై విమర్శలు గుప్పించారు.ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై ఉస్తాద్ భగత్ సింగ్ నిర్మాత రవిశంకర్ క్లారిటీ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అల్లు అర్జున్ ? 'పుష్ప 2'ను ఉద్దేశించి కాదని క్లారిటీ ఇచ్చారు. పవన్ అలా ఎప్పుడు మాట్లాడరని.. మెగా ఫ్యామిలీ అంతా ఒక్కటే అని చెబుతాడని చెప్పుకోచ్చాడు. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ మధ్యే పవన్ కల్యాణ్‌ను కలిశాను. త్వరలోనే 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్ ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది జనవరి నాటికి షూటింగ్ పూర్తి చేయాలి అనుకుంటున్నాం. సెప్టెంబర్ 2 పవన్ బర్త్‌డే నాడు ఓ సర్‌ప్రైజ్ కచ్చితంగా ఉండబోతుంది అంటూ రవి శంకర్ చెప్పుకోచ్చాడు.

# నటుడు నితిన్ భార్య కోసం షూటింగ్‌కు సెలవు

యంగ్ హీరో నితిన్ సక్సెస్, ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు. చివరిగా నితిన్ మాచర్ల నియోజకవర్గం మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కమర్షియల్ యాక్షన్ జోనర్ లో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులని నిరాశ పరిచింది. నితిన్ చివరిగా భీష్మ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. అవుట్ అండ్ అవుట్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా ఆ చిత్రం వెంకీ కుడుముల దర్శకత్వంలో వచ్చింది. మరల ఇప్పుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్ రాబిన్ హుడ్ అనే మూవీ చేస్తున్నాడు. ఇది కూడా కామెడీ అండ్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ గానే ఉండబోతోంది. శ్రీలీల ఈ చిత్రంలో నితిన్ కి జోడీగా నటిస్తోంది. దీంతో పాటుగా దిల్ రాజు బ్యానర్ లో వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తమ్ముడు మూవీ నితిన్ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. మారేడుమిల్లిలో కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారంట. కాంతారా ఫేమ్ సప్తమి గౌడ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉంటే నితిన్ ఇప్పుడు ఈ సినిమాల షూటింగ్స్ నుంచి రెండు నెలలు బ్రేక్ తీసుకోవాలని అనుకుంటున్నారంట. నితిన్ 2020లో షాలిని కందుకూరిని వివాహం చేసుకున్నారు. ఇద్దరిది ప్రేమ వివాహం. ఇద్దరు కూడా ప్రస్తుతం హ్యాపీ లైఫ్ లీడ్ చేస్తున్నారు. కొంతకాలం క్రితం షాలిని గర్భవతి అయ్యిందంట. ఆమెకి సెప్టెంబర్ లో డెలివరీ డేట్ ఇచ్చారంట. దీంతో రెండు నెలల పాటు భార్యతో స్పెండ్ చేసేందుకు నితిన్ షూటింగ్స్ కి బ్రేక్ ఇవ్వాలని అనుకుంటున్నారంట. రాబిన్ హుడ్ సినిమాని డిసెంబర్ 20న రిలీజ్ చేస్తున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. తమ్ముడు మూవీని కూడా వీలైనంత వేగంగా ప్రేక్షకుల ముందుకి తీసుకురావాలని అనుకుంటున్నారు. మరి రెండు నెలల పాటు షూటింగ్స్ కి నితిన్ బ్రేక్ ఇస్తే అనుకున్న ప్రకారం వాటిని రిలీజ్ చేయడం కుదురుతుందా అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. తమ్ముడు సినిమా షూటింగ్ ఆల్ మోస్ట్ చివరి దశకి వచ్చేసిందని టాక్ వినిపిస్తోంది. రాబిన్ హుడ్ మూవీని ఈ ఏడాదిలో రిలీజ్ చేయడం కష్టం కావచ్చేమో అనే ప్రచారం నడుస్తోంది. డిసెంబర్ లో దిల్ రాజు ప్రొడక్షన్ నుంచి గేమ్ చేంజర్ ప్రేక్షకుల ముందుకి రానున్న నేపథ్యంలో తమ్ముడు చిత్రాన్ని వచ్చే ఏడాదిలోనే ప్లాన్ చేసే ఛాన్స్ ఉందని టాలీవుడ్ వర్గాలలో వినిపిస్తోంది.



# పాట రాసాను.. పాడాను అంటున్న ఫరియా



శ్రీసింహా హీరోగా రానున్న చిత్రం 'మత్తు వదలరా 2' రితేశ్ రానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ఫరియా అబ్దుల్లా కీలక పాత్రలో కనిపించనున్నారు. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈసందర్భంగా మీడియాతో మూవీ టీమ్ ముచ్చటించింది. 'నేను వర్క్ చేసిన టీమ్‌లలో ఇది బెస్ట్. షూటింగ్ చాలా సరదగా జరిగింది. ఈ సినిమా కోసం నేను ఓ పాట రాశాను. దాన్ని నేనే పాడి కొరియోగ్రఫీ చేశాను. కొత్తగా ఉంటుంది. ఎంజాయ్ చేస్తారు' అని ఫరియా అన్నారు. 'మత్తు వదలరా'తో నేను ఇండస్ట్రీకి వచ్చాను. 5 ఏళ్ల తర్వాత దాని సీక్వెల్‌కు వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సినిమాలు తక్కువగా వస్తుంటాయి. ఫస్ట్ పార్ట్‌కు థియేటర్‌లోనే కాకుండా ఓటీటీలోనూ మంచి ఆదరణ లభించింది. దీని సీక్వెల్‌ను అలానే ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని కాలభైరవ చెప్పారు. మొదటిభాగం అంచనాలకు మించి విజయం సాధించిందని శ్రీసింహా ఆనందం వ్యక్తంచేశారు.

# ఐశ్వర్యతో ఆన్‌స్క్రీన్ బాగా ఉంటుంది: విక్రమ్



విక్రమ్ నటించిన తాజా చిత్రం 'తంగలాన్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ తో వర్కింగ్ గురించి విక్రమ్ స్పందించారు. ఆమె తనకు మంచి మిత్రురాలన్నారు. ఆమె కంటే ఎక్కువగా అభిషేక్ బచ్చన్‌తోనే తనకు మంచి అనుబంధం ఉందని చెప్పారు. తమ కాంబోలో వచ్చిన రెండు చిత్రాల్లోనూ ముగింపు బాధాకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.'అభిషేక్ బచ్చన్ నాకు క్లోజ్ ఫ్రెండ్. దానివల్ల ఆయన కుటుంబసభ్యులతోనూ నాకు మంచి అనుబంధం ఉంది. ఐశ్వర్యరాయ్ మంచి మిత్రురాలు. ఆమె గొప్ప నటి. మా మధ్య చక్కని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉంది. సినీప్రియులు దానిని ఆస్వాదిస్తుంటారు. ఇప్పటివరకూ మా కాంబోలో 'రావన్', 'పొన్నియిన్ సెల్వన్' చిత్రాలు వచ్చాయి. ఆయా చిత్రాల్లో మా పాత్రల ప్రేమకథకు సరైన ముగింపు ఉండదు. రెండు చిత్రాల్లోనూ ఆమె వేరే వ్యక్తి భార్యగా కనిపిస్తారు. చివరకు నా పాత్ర మృతి చెందుతుంది. అది ఫ్యాన్స్‌ను బాధకు గురిచేస్తుంది. ఇదే విషయంపై దర్శకుడు మణిరత్నంను నేను రిక్వెస్ట్ చేశా. మా ఇద్దరి పాత్రలకు సంతోషకరమైన ముగింపు ఇచ్చేలా ఒకే ఒక్క సినిమా చేయమని అడిగా. దానివల్ల అభిమానులు ఆనందపడతారని చెప్పా' అని విక్రమ్ తెలిపారు. విక్రమ్ – అభిషేక్ బచ్చన్ – ఐశ్వర్యరాయ్ కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'రావన్' మణిరత్నం దర్శకత్వం వహించారు. ఈ సినిమా క్లైమాక్స్‌లో విక్రమ్ పాత్ర మృతి చెందుతుంది. ఇదే కాంబోలో ఇటీవల వచ్చిన చిత్రం 'పొన్నియిన్ సెల్వన్' చోళుల వైభవం, ఆ సామ్రాజ్య పతనానికి కారణమైన విషయాలను తెలియజేస్తూ దీనిని రూపొందించారు. ఇందులో ఆదిత్య కరికాలన్‌గా విక్రమ్, నందినిగా ఐశ్వర్యరాయ్ నటించారు. ఇద్దరూ ప్రేమించుకున్నప్పటికీ అనివార్య కారణాల వల్ల నందిని మరో వ్యక్తిని పెళ్లాడాల్సి వస్తుంది. ఆదిత్య కరికాలన్ పాత్ర మృతితో ఈ సినిమా ముగుస్తుంది. 'తంగలాన్' విషయానికి వస్తే.. ఆగస్టు 15న ఈ చిత్రం దక్షిణాదిలో విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలోనే శుక్రవారం దీనిని హిందీలో విడుదల చేశారు.

# రజనీకాంత్ 'కూలీ'లో శృతి హాసన్.. ఫస్ట్ లుక్ రిలీజ్

సూపర్ స్టార్ రజనీకాంత్, తమిళ అగ్ర దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'కూలీ'. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.అయితే ఈ మూవీ నుంచి ఒక్కొక్క పాత్రను మేకర్స్ రివీల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మలయాళ నటుడు, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రలో నటించబోతున్నట్లు ప్రకటించిన చిత్రబృందం గురువారం అక్కినేని నాగార్జున సైమన్ అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు మరో పాత్రను రివీల్ చేశారు. ఈ సినిమాలో తమిళ నటి శృతి హాసన్ ప్రీతి అనే పాత్రలో నటిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ప్రీతి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది.

